# 2 దినవృత్తాంతములు 9వ అధ్యాయము

1 షెబదేశపు రాణి సొలొమోనును గూర్చిన ప్రసిద్ధిని వినినప్పుడు గూఢమైన ప్రశలచేత సొలొమోనును
శోధింపవలెనని కోరి, మిక్కిలి గొప్ప పరివారమును వెంటబెట్టుకొని, గంధవర్గములను విస్తారము బంగారమును
రత్నములను ఒంటెలమీద ఎక్కించుకొని యెరూషలేమునకు వచ్చెను. ఆమె సొలొమోను నొద్దకు వచ్చి తన
మనస్సులోని విషయములన్నిటిని గురించి అతనితో మాటలాడెను. 2 సొలొమోను ఆమె ప్రశ్నలన్నియు ఆమెకు
విడదీసి చెప్పెను; సొలొమోను ఆమెకు ప్రత్యుత్తరము చెప్పలేని మరుగైన మాట యేదియు లేకపోయెను. 3 షెబదేశపు
రాణి సొలొమోనునకు కలిగిన జ్ఞానమును, అతడు కట్టించిన నగరును, 4 అతని బల్లమీది భోజన పదార్థములను,
అతని సేవకులు కూర్చుండుటను, అతని యుపచారులు కనిపెట్టుటను వారి వస్త్రములను, అతనికి గిన్నెల
నందించువారిని వారి వస్త్రములను, యెహోవా మందిరమందు అతడు అర్పించు దహనబలులను చూచినప్పుడు,
ఆమె విస్మయమొంది రాజుతో ఇట్లనెను 5 – నీ కార్యములను గూర్చియు జ్ఞానమును గూర్చియు నేను నా
దేశమందు వినిన వర్తమానము నిజవర్తమానమే గాని, నేను వచ్చి దాని కన్నులార చూచువరకు వారి మాటలను
నమ్మకయుంటిని. 6 నీ యధిక జ్ఞానమును గూర్చి సగమైనను వారు నాకు తెలుపలేదు. నిన్నుగూర్చి నేను
వినినదానికంటె నీ కీర్తి యెంతో హెచ్చుగానున్నది. 7 నీ సేవకుల భాగ్యము మంచిది, ఎల్లప్పుడును నీ సముఖమున
నిలిచి నీ జ్ఞానసంభాషణ వినుచుండు నీ సేవకులైన వీరి భాగ్యము మంచిది. 8 నీ దేవుడైన యెహోవా సన్నిధిని
నీవు రాజువై ఆయన సింహాసనముమీద ఆసీనుడవైయుండునట్లు నీయందు అనుగ్రహము చూపినందుకు నీ
దేవుడైన యెహోవాకు స్తోత్రములు కలుగునుగాక. ఇశ్రాయేలీయులను నిత్యము స్థిరపరచవలెనన్న దయాలోచన నీ
దేవునికి కలిగియున్నందున నీతిన్యాయములను జరిగించుటకై ఆయన నిన్ను వారిమీద రాజుగా నియమించెను
అని చెప్పెను. 9 ఆమె రాజునకు రెండువందల నలువది మణుగుల బంగారమును విస్తారమైన గంధవర్గములను
రత్నములను ఇచ్చెను; షెబదేశపురాణి రాజైన సొలొమోనునకిచ్చిన గంధవర్గములతో సాటియైన దేదియులేదు. 10
ఇదియుగాక ఓఫీరునుండి బంగారము తెచ్చిన హీరాము పనివారును సొలొమోను పనివారును చందనపు మ్రానులను
ప్రశస్తమైన రత్నములనుకూడ కొనివచ్చిరి. 11 ఆ చందనపు మ్రానులచేత రాజు యెహక్షవా మందిరమునకును
రాజనగరునకును సోపానములును, గాయకులకు తంబురలను సితారాలను చేయించెను, అటువంటి పని
అంతకుముందు యూదా దేశమందు ఎవ్వరును చూచియుండలేదు. 12 షెబ దేశపురాణి రాజునకు తీసికొనివచ్చిన
వాటికి అతడిచ్చిన ప్రతి బహుమానములు గాక ఆమె మక్కువపడి అడిగినదంతయు రాజైన సొలొమోను ఆమె
కిచ్చెను; తరువాత ఆమె తన సేవకులను వెంటబెట్టుకొని మరలి తన దేశమునకు వెళ్లిపోయెను. 13 గంధవర్గములు
అమ్ము వర్తకులును ఇతర వర్తకులును కొనివచ్చు బంగారముగాక సొలొమోనునకు ఏటేట వచ్చు బంగారము
వెయ్యిన్ని మూడువందల ముప్పది రెండు మణుగుల యెత్తు. 14 అరబీ దేశపు రాజులందరును దేశాధిపతులును
సొలొమోను నొద్దకు బంగారమును వెండియు తీసికొని వచ్చిరి. 15 రాజైన సొలొమోను సాగగొట్టిన
బంగారముతోఅలుగులగల రెండు వందల డాళ్లను చేయించెను; ఒక్కొక్క డాలునకు ఆరువందల తులముల బంగారము
పట్టెను. 16 మరియు సాగగొట్టిన బంగారముతో మూడు వందల కేడెములను చేయించెను; ఒక్కొక్క కేడెమునకు

మూడు వందల తులముల బంగారము పట్టెను; వాటిని రాజు లెబానోను అరణ్యపు నగరునందుంచెను. 17
మరియు రాజు దంతముతో ఒక గొప్ప సింహాసనము చేయించి ప్రశస్తమైన బంగారముతో దాని పొదిగించెను. 18
ఆ సింహాసనమునకు దానితో కలిపియున్న ఆరు బంగారపు సోపానములును సింహాసనమునకు కట్టియున్న
బంగారపు పాదపీఠమును ఉండెను, కూర్చుండు చోటికి ఇరుప్రక్కల ఊతలుండెను, ఊతల దగ్గర రెండు
సింహములుండెను;19 ఆ యారు సోపానములమీద ఇరుప్రక్కల పండ్రెండు సింహములు నిలిచియుండెను, ఏ
రాజ్యమందైనను అటువంటి పని చేయబడలేదు. 20 మరియు రాజైన సొలొమోనునకున్న పానపాత్రలన్నియు
బంగారపువై యుండెను; లెబానోను అరణ్యపు నగరుననున్న ఉపకరణములన్నియు బంగారముతో చేసినవి; హీరాము
యొక్క పనివారితో కూడ రాజు ఓడలు తర్షీషుకుపోయి మూడు సంవత్సరములకు ఒకమారు బంగారము, వెండి,
యేనుగుదంతము, కోతులు, నెమళ్లు అను సరకులతో వచ్చుచుండెను గనుక 21 సొలొమోను దినములలో వెండి
యెన్నికకు రానిదాయెను. 22 రాజైన సొలొమోను భూరాజులందరికంటెను ఐశ్వర్యమందును జ్ఞానమందును
అధికుడాయెను. 23 దేవుడు సొలొమోనుయొక్క హృదయమందుంచిన జ్ఞానోక్తులను వినుటకై భూరాజులందరును
అతని ముఖదర్శనము చేయగోరిరి. 24 మరియు ప్రతివాడును ఏటేట వెండి వస్తువులను బంగారు వస్తువులను
వస్త్రములను ఆయుధములను గంధవర్గములను గుఱ్ఱములను వస్త్రములను ఆయుధములను గంధవర్గములను
గుఱ్ఱములను కంచరగాడిదలను కానుకలుగా తీసికొని వచ్చెను. 25 రథములు నిలువయుంచు పట్టణములలోను
రాజునొద్ద యెరూషలేమును సొలొమోనునకు నాలుగువేల గుఱ్ఱపు సాలలును రథములును పండ్రెండు వేల గుఱ్ఱపు
రౌతులును కలిగియుండెను. 26 యూఫ్రటీసునది మొదలుకొని ఫిలిష్తీయుల దేశము వరకును ఐగుప్తు
సరిహద్దువరకును ఉండు రాజులందరిపైని అతడు ఏలుబడి చేసెను. 27 రాజు యెరూషలేమునందు వెండి
రాళ్లంత విస్తారముగా నుండునట్లును, దేవదారుమ్రానులు షెఫేలా ప్రదేశమున నున్న మేడివృక్షములంత విస్తారముగా
నుండునట్లును చేసెను. 28 ఐగుప్తునుండియు సకల దేశములనుండియు సొలొమోనునకు గుఱ్ఱములు తేబడెను. 29
సొలొమోను చేసిన కార్యములన్నిటిని గూర్చి ప్రవక్తయైన నాతాను రచించిన గ్రంథమందును, షిలోనీయుడైన
అహీయా రచించిన ప్రవచన గ్రంథమందును, నెబాతు కుమారుడైన యరొబామును గూర్చి దీర్ఘదర్శియైన ఇద్దోకు
గ్రంథమందును వ్రాయబడియున్నది. 30 సొలొమోను యెరూషలేమునందు ఇశ్రాయేలీయు లందరిమీద నలుబది
సంవత్సరములు ఏలుబడి చేసెను. 31 తరువాత సొలొమోను తన పితరులతో కూడ నిద్రించి తన తండ్రియైన
దావీదు పట్టణమందు పాతిపెట్టబడెను; అతనికి బదులుగా అతని కుమారుడైన రెహబాము రాజాయెను.

# 2 Chronicles 9

1 And when the queen of Sheba heard of the fame of Solomon, she came to prove Solomon with hard questions at Jerusalem, with a very great company, and camels that bare spices, and gold in abundance, and precious stones: and when she was come to Solomon, she communed with him of all that was in her heart.

2 And Solomon told her all her questions: and there was nothing hid from Solomon which he told her not.

3And when the queen of Sheba had seen the wisdom of Solomon, and the house that he had built,

4And the meat of his table, and the sitting of his servants, and the attendance of his ministers, and their apparel; his cupbearers also, and their apparel; and his ascent by which he went up into the house of the LORD; there was no more spirit in her.

5And she said to the king, It was a true report which I heard in mine own land of thine acts, and of thy wisdom:

6Howbeit I believed not their words, until I came, and mine eyes had seen it: and, behold, the one half of the greatness of thy wisdom was not told me: for thou exceedest the fame that I heard.

7Happy are thy men, and happy are these thy servants, which stand continually before thee, and hear thy wisdom.

8Blessed be the LORD thy God, which delighted in thee to set thee on his throne, to be king for the LORD thy God: because thy God loved Israel, to establish them for ever, therefore made he thee king over them, to do judgment and justice.

9And she gave the king an hundred and twenty talents of gold, and of spices great abundance, and precious stones: neither was there any such spice as the queen of Sheba gave king Solomon.

10And the servants also of Huram, and the servants of Solomon, which brought gold from Ophir, brought algum trees and precious stones.

11And the king made of the algum trees terraces to the house of the LORD, and to the king's palace, and harps and psalteries for singers: and there were none such seen before in the land of Judah.

12And king Solomon gave to the queen of Sheba all her desire, whatsoever she asked, beside that which she had brought unto the king. So she turned, and went away to her own land, she and her servants.

13Now the weight of gold that came to Solomon in one year was six hundred and threescore and six talents of gold;

14Beside that which chapmen and merchants brought. And all the kings of Arabia and governors of the country brought gold and silver to Solomon.

15And king Solomon made two hundred targets of beaten gold: six hundred shekels of beaten gold went to one target.

16And three hundred shields made he of beaten gold: three hundred shekels of gold went to one shield. And the king put them in the house of the forest of Lebanon.

17Moreover the king made a great throne of ivory, and overlaid it with pure gold.

[18]And there were six steps to the throne, with a footstool of gold, which were fastened to the throne,
and stays on each side of the sitting place, and two lions standing by the stays:

[19]And twelve lions stood there on the one side and on the other upon the six steps. There was not the
like made in any kingdom.

[20]And all the drinking vessels of king Solomon were of gold, and all the vessels of the house of the
forest of Lebanon were of pure gold: none were of silver; it was not any thing accounted of in the
days of Solomon.

[21]For the king's ships went to Tarshish with the servants of Huram: every three years once came the
ships of Tarshish bringing gold, and silver, ivory, and apes, and peacocks.

[22]And king Solomon passed all the kings of the earth in riches and wisdom.

[23]And all the kings of the earth sought the presence of Solomon, to hear his wisdom, that God had
put in his heart.

[24]And they brought every man his present, vessels of silver, and vessels of gold, and raiment, harness,
and spices, horses, and mules, a rate year by year.

[25]And Solomon had four thousand stalls for horses and chariots, and twelve thousand horsemen;
whom he bestowed in the chariot cities, and with the king at Jerusalem.

[26]And he reigned over all the kings from the river even unto the land of the Philistines, and to the
border of Egypt.

[27]And the king made silver in Jerusalem as stones, and cedar trees made he as the sycomore trees that
are in the low plains in abundance.

[28]And they brought unto Solomon horses out of Egypt, and out of all lands.

[29]Now the rest of the acts of Solomon, first and last, are they not written in the book of Nathan the
prophet, and in the prophecy of Ahijah the Shilonite, and in the visions of Iddo the seer against
Jeroboam the son of Nebat?

[30]And Solomon reigned in Jerusalem over all Israel forty years.

[31]And Solomon slept with his fathers, and he was buried in the city of David his father: and
Rehoboam his son reigned in his stead.